

## ముగ్గుల పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

**శామ్, జనవరి13(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచలోని బొల్లోరుగూడెం నందు నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొని భారతీయ సంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రతీకలు అని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుగుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ.. మహిళలు ఉదయం పూట ఇళ్ళ ముందు ముగ్గులు వేయడం మంచి వ్యాయామమన్నారు. దీంతో పాటు మహిళల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు, ఆప్యా యతకు నిదర్శన మన్నారు. సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అని తెలిపారు. సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతగానో దోహదప డుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గోకుల్ కృష్ణ ట్రస్ట్ సభ్యులు నరిగ.రమేష్, వల్లపు.యాకయ్య కోదాడ. శ్రీనివాస్, సాంబయ్య, కోటేశ్వరరావు, మల్లయ్య, కృష్ణ, శ్యామ్ విజయ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## ముగ్గులు పోటిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పోట్ల

**శామ్, జనవరి13(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మిదేవిపల్లి మండలం ఎదురుగడ్డ ప్రాంతంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు పోటీలు నిర్వహించారు. ముగ్గులు పోటీలు విజేతలకు టిపిసిసి ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పొట్ల మాట్లాడుతూ మహిళలులో ఉన్న సృజనాత్మకతలో ముగ్గులు ఒక భాగమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జె బి శౌరి, టిపిసిసి సభ్యులు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు మాళోత్ రాందాస్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, సీనియర్ న్యాయవాది యల్లంకి వెంకటేశ్వరరావు,గరీభ్ పేట ఎంపిటిసి కసనబోయిన భద్రం,ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేకరి కల్లూరి శ్రీనివాస్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరా పురం రామలక్ష్మణ్ రావు, లక్ష్మీదేవి పల్లి మండలం నాయకులు రామగిరి లక్ష్మణా చారి, బట్టు శ్రీను, గుండ్ల రావి, జుంకీలాల్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, ఒబిసి జిల్లా నాయకులు అల్లాడి నరసింహ రావు, మైనారిటీ సెల్ నాయకులు గౌస్, విద్యార్థి నాయకుడు అజ్మీరా సురేష్ నాయక్,బట్టు అరుణ్,నగేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# సెల్ఫీ విత్ రంగోలి..

- ముగ్గుతో సెల్ఫీ తీసి పంపండి,బంగారం గెలుచుకోండి..
- డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వారి కరపత్రాలు విడుదల
- ఆవిష్కరించిన 1వ టౌన్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ షాహినా



**శామ్, జనవరి13(కెరటం ప్రతినిధి)**

"మీకు అందమైన ముగ్గులువేయటం వచ్చా? అయితే అందమైన రంగవల్లిని చిత్రించి సెల్ఫీ తీసి చిన్న విడిది వీడియో తీసి బంగారం బహుమతులు గెలుచుకొండి.." కరపత్రాలను 1వ టౌన్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ షాహినా చేతుల మీదుగా విడుదల చేసినారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మన కొత్తగూడెం నియోజకవర్గ ఆడపడు చులకు, అక్కలకు, చెలెమ్మలకు మీ అన్నగా, తమ్మునిగా,అందరివానిగా మన డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.శ్రీనివా సరావు గడల మన ఆడపడుచులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలుగు తీసి, వారిని ఉత్సాహపరచాలని ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసినారు.ఈ ముగ్గుల పోటీలలో ఆడపడు చులందరు ఉత్సాహంగా పాలుగొని, ఎవ్వరి ఇంటి ముందు వారు,ముగ్గువేసి... ముగ్గును సెల్ఫీ తీసి, లేక ముగ్గును వీడియో తీసి... డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నెంబర్స్ 9000074646, 9000037676, 9000086767 ఈ 13,14,15 తేదీలలో సాయంత్రం 6.00గంటల లోపు పంపించి మొదటి 10 బహుమతులు 1గ్రా. బంగారం నాణేలు, తరువాత 50 బహుమతులు వెండి నాణేలు మరియు 100 కన్సోలేషన్ బహుమతులు గెలుసుకొనగలరని తెలిపారు. బహుమతులు ప్రదానం:: జనవరి 26న సాయంత్రం 5 గం.లకు, శ్రీనగర్ కాలనీ,3వ లైన్, జనహిత లో ఇవ్వబడును ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలో డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు. జోగారావు,ట్రస్ట్ మేనేజర్ ప్రభాకర్,ట్రస్ట్ పీఆర్వో లు శివ, కిషోర్,రాంబాబు,ట్రస్ట్ సభ్యులు నరేష్,లక్ష్మణ్, మరియు సుజాత, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

